ఆదిలాబాద్ వార్త
ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
సోమవారం 22, మే 2023 8 పేజీలు

కాలబైరవ ఆలయానికి నిధులు

# మంజూరు చేయాలని మంత్రికి వినతి

- మంత్రిని కలిసిన చింతకుంటవాడ సభ్యులు


2 లో..

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** నిర్మల్ పట్టణంలోని చింతకుంటవాడకు చెందిన 280 మంది యువకులు ఆదివారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని నిర్మల్ మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్లాస్టిక్ నిషేధం ఏదీ

వివరాలు 2 లో..

- అమలు కానీ ప్రభుత్వ ఆదేశాలు
- పట్టించుకోని అధికారులు





**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం అమలుకు నోచుకోని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగంపై నిషేదం విధించినా ఆ ఆంక్షలు మాత్రం జిల్లాలో ఎక్కడ అమలు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధాన్ని విధించినా ఇంకా బహి రంగ మార్కెట్‌లో ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు ఇతర ఉత్పత్తుల విక్ర యాలు జోరుగా సాగుతున్నాయి. దీని వల్ల ప్రాణాలకే అనర్థం కలిగే అవకాశాలున్నా కూడా స్థానిక అధికారులు ఏమాత్రం దృష్టి పెట్టకపోవడమే దీనికి కారణమని అనిపిస్తోంది. జిల్లా కేంద్రంతో పాటు తలమడుగు మండలంలోని ప్రతి కిరణా షాపులు దగ్గర్నుంచి మాంసం షాప్ వరకు ప్లాస్టిక్ వాడకాలు ఉన్నాయి. జిల్లా కేంద్రంలో అధికారులు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ప్లాస్టిక్ నిషేదంపై ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.



వివరాలు 2 లో..

# దంచి కొడుతున్న ఎండలు

**ముధోల్, ప్రభాతవార్త :** ముధోల్ నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజలు మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగాయి. మధ్యాహ్నం వేళ ఎండలు మండిపోతున్నాయి. ఎండవేడికి ప్రజలు పగటివేళల్లో బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే భైంసా రహదారులు, ఎండ తీవ్రత అధికం కావడంతో వాహనాల రాకపోకలు అంతంతమాత్రంగానే ఉంటోంది. తప్పనిసరి అత్యవసర పరిస్థితుల వల్ల ఎండలో బయటకు వెళ్తున్న ప్రజలు దాహార్తిని తీర్చుకోవడానికి ఇబ్బందు లను ఎదు ర్కొంటు న్నారు.

# జనగామ స్వప్న హత్య కేసు.. నిందితుల అరెస్ట్

2 లో..



-వివరాలు వెల్లడించిన డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త** మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన జనగామ స్వప్న హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. శనివారం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మృతురాలు స్వప్నకు వేల్పుల మధుకర్‌తో 2014లో రెండో వివాహం జరిగిందన్నారు. ఆమెకు దళిత బస్తీ కింద కోటపల్లి మండలం వెంచపల్లిలో మూడెకరాల భూమి ప్రభుత్వం కేటాయించిందన్నారు. అనంతరం స్వప్నకు జనగామ రవితో వివాహేతర సంబంధం ఏర్పడడంతో మధుకర్, స్వప్న విడిపోయారని తెలిపారు.

# సేవా కార్యక్రమాలు అభినందనీయం

2 లో..



డిఎస్పీ కరుణాకర్

**కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త** న్యూట్రిషన్ ప్లస్ వారు కాగజ్‌నగర్‌లో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కాగజ్‌నగర్ డిఎస్పీ కరుణాకర్ అన్నారు. అన్నారు. ఆదివారం స్థానిక మార్కెట్ ఏరియాలో న్యూట్రిషన్ ప్లస్ ఆధ్వర్యంలో చేపట్టిన 500 లీటర్ల మజ్జిగ పంపిణి కార్యక్రమంలో టౌన్ సీఐ బుద్దే స్వామితో కలిసి ఆయన పాల్గొన్నారు.

# హర్ష ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి అల్లోల


2 లో..

హర్ష ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మంత్రి అల్లోల, ఎమ్మెల్యే రేఖానాయక్ తదితరులు

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** నిర్మల్ పట్టణం డాక్టర్స్‌లేన్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన హర్ష ఆసుపత్రిని ఆదివారం రోజు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

# ప్లాస్టిక్ నిషేధం ఏదీ..!

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం అమలుకు నోచుకోని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగంపై నిషేదం విధించినా ఆ ఆంక్షలు మాత్రం జిల్లాలో ఎక్కడ అమలు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధాన్ని విధించినా ఇంకా బహిరంగ మార్కెట్‌లో పాస్టిక్ సంచులు, గ్లాసులు ఇతర ఉత్పత్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దీని వల్ల ప్రాణాలకే అనర్థం కలిగే అవకాశాలున్నా కూడా స్థానిక అధికారులు ఏమాత్రం దృష్టి పెట్టకపోవడమే దీనికి కారణమని అనిపిస్తోంది. జిల్లా కేంద్రంతో పాటు తలమడుగు మండలంలోని ప్రతి కిరణా షాపులు దగ్గర్నుంచి మాంసం షాప్ వరకు ప్లాస్టిక్ వాడకాలు ఉన్నాయి. జిల్లా కేంద్రంలో అధికారులు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ప్లాస్టిక్ నిషేదంపై ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీని వల్ల కలిగే ఇబ్బందుల గురించి అవగాహన కల్పించకపోవడం వల్లే ఇంకా జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లో ప్లాస్టిక్‌లు ఇలా పెద్ద మొత్తంలో వాడుతున్నారని అనిపిస్తోంది. కూరగాయల షాపు వాళ్లు కిరాణా షాపుల్లో, మాంసం షాపుల్లో మార్కెట్‌లో వ్యాపారులు ఎక్కువగా ప్లాస్టిక్ కవర్లపైనే ఆధారపడుతున్నారు. అంతేకాదు ప్రజలు కూడా 80శాతం శాతం మంది ప్లాస్టిక్ కవర్లపై మొగ్గు చూపుతున్నారు. కేవలం 20శాతం మంది మాత్రమే వాళ్ల ఇంటి దగ్గర్లో నుంచి వస్త్ర



సంచులను కవర్లను తీసుకెళ్తున్నారు. ఇప్పుడున్న ప్రజలకు అర్థం కాకపోవచ్చు. కానీ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు పర్యావరణానికి కాదు ప్రాణాలకు సైతం ముప్పు కలుగుతుంది. గతంలో ఒక చినుకు పడితే ఎంతో దూరంలో పరిమళించిన మట్టి సువాసనాలను మనం పీల్చే ఉంటాం. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వాడకంతో చిన్న గ్రామం నుంచి పట్టుకొని దేశం మొత్తం కూడా ప్లాస్టిక్ నిండిపోయి వర్షపు చినుకు కాదు వర్షాలు పడ్డా కూడా పరిమళమైన మట్టి సువాసనను భూమిని కప్పేశాన ప్లాస్టిక్ నిలువరిస్తున్నాయి. అలాంటి దరనిపై దెబ్బతిన్న పర్యావరణ విధ్వంసం రాబోయే తరాలకు వల జీవులకు అడుగడుగునా అడ్డంకంగా మారే అవకాశాలు ఉన్నాయి. మనుషులకే కాదు జంతు సంపద అంతరించిపోయే అవకాశాలు కూడా ఉన్నాయి. పరిసరాలను ప్రకృతిలను దెబ్బ తిస్తోంది. ఒక్కసారి వాడి పారేసి ప్లాస్టిక్‌ను నిషేదించండి రేపటి తరాన్ని కాపాడుకోండి ప్లాస్టిక్ భూతానికి చిక్కుబడే అవకాశాలు దగ్గర్లో ఉన్నాయి. ప్లాస్టిక్‌ని ఆపండి. ఇప్పటికే తెలిసి తెలియకుండా ప్లాస్టిక్ కవర్లను మనం వాడుతున్నాం. పెద్దలు ఒక్కసారి ఆలోచించి మీ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే ఈ ప్లాస్టిక్‌ని వాడకండి పిల్లల్ని ఎంత జాగ్రత్తగా చూసుకుంటూ వాళ్ల కోసం ఎంతో కష్టపడుతున్నారు. వాళ్ల ప్రాణాలను ముప్పు పెట్టి ఈ ప్లాస్టిక్ కవర్లను ఇక వీడండి ఒక ఒక వస్త్రా లాంటి కవర్లను తయారు చేసుకొని కూరగాయలు కిరాణా సామాన్లు ఇతర సామాన్లు తీసుకు రావచ్చు. ఒక్కసారి ఆలోచించండి అధికారులు వీటిపై అవగాహన కల్పిస్తూ ఉంటే బాగుంటుంది. అధికారులు ప్రజా ప్రతినిధులు కూడా పట్టించుకోకపోతే ఇక ప్రజలను ఎవరూ కాపాడుతారు. ప్లాస్టిక్ కవర్లతో వినాశనం కాకముందే అందరూ ప్లాస్టిక్ నిషేధం చేయండి.

# జనగామ స్వప్న హత్య కేసు నిందితుల అరెస్ట్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన జనగామ స్వప్న హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. శనివారం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మృతురాలు స్వప్నకు వేల్పుల మధుకర్‌తో 2014లో రెండో వివాహం జరిగిందన్నారు. ఆమెకు దళిత బస్తీ కింద కోటపల్లి మండలం వెంచపల్లిలో మూడెకరాల భూమి ప్రభుత్వం కేటాయించిందన్నారు. అనంతరం స్వప్నకు జనగామ రవితో వివాహేతర సంబంధం ఏర్పడడంతో మధుకర్, స్వప్న విడిపోయారని తెలిపారు. 2019 నుంచి మంచిర్యాల రాజీవ్‌నగర్‌లో స్వప్న, రవిలు జీవిస్తున్నారన్నారు. భూమి విషయంలో మధుకర్, స్వప్నల మధ్య పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ జరగగా ఒప్పందం ప్రకారం మధుకర్ పేరిట భూమిని రిజిస్ట్రేషన్



చేయాలని, ఇందుకు రూ.3 లక్షలు స్వప్నకు ఇవ్వాలని నిర్ణయించారని తెలిపారు. మధుకర్ డబ్బులు ఇవ్వకుండా భూమి సాగు చేసుకుంటున్నాడని తెలిపారు. దీంతో జనగామ రవి పేరిట భూమి భూమి రిజిస్ట్రేషన్ చేస్తానని స్వప్న మధుకర్‌కు చెప్పడంతో ఆమెపై పగ పెంచుకొన్నాడు. ఆమెను చంపాలని తమ్ముడు రాజేష్, తండ్రి వెంకటికి చెప్పి ప్లాన్ వేశారన్నారు. ఈ నెల 19న స్వప్న ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో సబ్సిడి కోసం దరఖాస్తు చేయడానికి వస్తుందని వరుసకు సోదరి అయిన రాజమణి ద్వారా తెలుసుకుని పథకం ప్రకారం కత్తులను తీసుకుని మంచిర్యాలకు వచ్చి మోటారు సైకిల్ పై మున్సిపల్ కార్యాలయం వద్ద వేచి ఉన్నారన్నారు. స్వప్న కార్యాలయం నుంచి బయటకు రాగానే కత్తులతె ఆమె మెడ, ముఖం పై దాడి చేయడంతో అక్కడిక్కడే మృతి చెందిందన్నారు. అనంతరం ముగ్గురు బైక్‌పై పారిపోయారన్నారు. శనివారం తెల్లవారుజామున ఇందారం క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు చేస్తుండగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు డీసీపీ తెలిపారు. నాలుగో నిందితురాలైన రాజమణిని ఇంటి వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుండి రెండు కత్తులను, మూడు సెల్ ఫోన్‌ను, బైక్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ హత్య కేసును 24 గంటల్లోనే చేదించిన పట్టణ పోలీసులు సీఐ ముష్కె రాజు, ఎసనఐలు తహసీనుద్దీన్, ఉదయ్ కిరణ్, సుగుణాకర్, సురేష్, రాజేందర్‌లను డీసీపీ రామ్‌నాథ్ కేకన్, ఏసీపీ తిరుపతి రెడ్డిలు అభినందించారు. ఈ సమావేశంలో రాము, సతీష్, మల్లేష్, సురేష్, తిరుపతి, మహేష్ పాల్గొన్నారు.

# దంచి కొడుతున్న ఎండలు

ముధోల్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ముధోల్ నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజలు మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగాయి. మధ్యాహ్నం వేళ ఎండలు మండిపోతున్నాయి. ఎండవేడికి ప్రజలు పగటివేళల్లో బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే భైంసా రహదారులు, ఎండ తీవ్రత అధికం కావడంతో వాహనాల రాకపోకలు అంతంతమాత్రంగానే ఉంటోంది. తప్పనిసరి అత్యవసర పరిస్థితుల వల్ల ఎండలో బయటకు వెళ్తున్న ప్రజలు దాహార్తిని తీర్చుకోవడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం పోలిస్తే ముధోల్ నియోజకవర్గంలో చలివేంద్రాల సంఖ్య తగ్గింది. దీనివల్ల ప్రజలు పదుల రూపాయలు వెచ్చించి తాగునీటి బాటిళ్లను కొనుగోలు చేయాల్సి వస్తోందని అంటున్నారు. కూలీ పనులకు వెళ్తున్న దినసరి కూలీలు, ఇతర అవసరాలకు బయటకు వెళ్తున్నవారు ఎండవేడి వల్ల తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. అత్యవసరం అయితే తప్పా బయటకు రావడం లేదు....ముధోల్ నియోజకవర్గంలో ముధోల్, భైంసా, కుభీర్, తానూర్, కుంటాల, బాసర, బస్టాండ్ పరిసర ప్రాంతాలు నిత్యం రద్దీగా ఉంటాయి. అయితే ఎండ తీవ్రత వల్ల వాహనాల తాకిడి తగ్గిపోయింది. వివిధ పనుల కోసం బయటకు వచ్చేవారు, దప్పిక తీర్చుకోవడానికి శీతల పానియాలు, పళ్ల రసాలను సేవిస్తున్నారు. ఎండలో బయటకు వెళ్లినప్పుడు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను సలహాలను, సూచనలను నిపుణులు అందిస్తున్నారు. అంతేకాకుండా తప్పనిసరి పరిస్థితుల్లో ఎండకు వెళ్లినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వీటివల్ల ఎండ వేడి నుంచి ఉపశమనం కలగడమే కాకుండా వడదెబ్బకు గురికాకుండా ఉండవచ్చని అంటున్నారు.

### ఎండకు వెళ్లినప్పుడు చేయాల్సినవి....

ఎండలు పెరుగుతున్న తరుణంలో నిత్యావసరాలకు, ఇతర పనులకు ఉదయం, సాయంత్రం వేళ బయటకు వెళ్లాలని సలహాలు అందిస్తున్నారు. వీలైనంత వరకు పనులను ఎండ తక్కువ ఉన్న సమయాలకు వాయిదా వేసుకోవడం మంచిదని నిపుణులు అంటున్నారు. ఎండతీవ్రత తక్కువగా ఉన్న సమయంలో బయటకు రావాలని, కాటన్‌తో తయారుచేసిన తెల్లని వస్త్రాలు ధరించాలని సూచిస్తున్నారు. నీరు ఎక్కువగా తీసుకోవాలని, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, మజ్జిగ, వంటివి తాగాలని, వీటివల్ల ఎండదెబ్బ తగలకుండా ఉంటుందన్నారు.

# హర్ష ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి అల్లోల

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ పట్టణం డాక్టర్స్ లేన్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన హర్ష ఆసుపత్రిని ఆదివారం రోజు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారకు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా ఏర్పడిన తర్వాత నిర్మల్ వైద్య సేవలకు హబ్‌గా మారిందన్నారు. జిల్లాకు మెడికల్ కాలేజ్ వచ్చిందన్నారు. నర్సింగ్ కాలేజ్ కూడా వచ్చిందని తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లవల్సిన అవసరం లేకుండా నిర్మల్‌లోనే అత్యాధునిక టెక్నాలజీతో వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని, విద్యార్థులకు మెడిసిన్, ఇక్కడే చదువుకునే అవకాశం వచ్చిందని తెలిపారు. అనంతరం ఆసుపత్రి యాజమాన్యానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యాంనాయక్, మాజీ డిసిసిబి చైర్మెన్ రాంకిషన్‌రెడ్డి, నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు అభినందనీయం

### ... డీఎస్పి కరుణాకర్

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** న్యూట్రిషన్ ప్లస్ వారు కాగజ్‌నగర్‌లో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్ అన్నారు. అన్నారు. ఆదివారం స్థానిక మార్కెట్ ఏరియాలో న్యూట్రిషన్ ప్లస్ ఆధ్వర్యంలో చేపట్టిన 500 లీటర్ల మజ్జిగ పంపిణి కార్యక్రమంలో టౌన్ సీఐ బుద్దే స్వామితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం 45 డిగ్రీల ఉష్ణోగ్రత దాటి ఎండలు మండుతున్న క్రమంలో పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మజ్జిగ పంపిణి చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యూట్రిషన్ ప్లస్ నిర్వాహకుడు డాక్టర్ సుమిత్‌తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# కాలభైరవ ఆలయానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ పట్టణంలోని చింత కుంటవాడకు చెందిన 280 మంది యువకులు ఆదివారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని నిర్మల్ మంత్రి క్యాంపు కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వార్డులో కాలభైరవ ఆలయానికి, యూత్ కమ్యూనిటి హాల్ భవనానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. కాలభైరవ స్వామి ఆలయానికి రూ.50 లక్షలు, సంఘ భవనంకు రూ.10 లక్షలు నిధులు మంజూరు చేస్తానని మంత్రి హామీనిచ్చారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, ఏఎంసి చైర్మెన్ చిలుక రమణ, పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, కాంట్రాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ గండ్రత్ రమణ, అడప పోశెట్టి, నాయకులు గండ్రత్ రమేష్, కాలనీపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తార్కిక ఆలోచనలు పెంపొందించుకోండి

**- డాక్టర్ రవికిరణ్ యాదవ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :




లాజికల్ థింకింగ్‌ని పెంపొందించుకుంటే భవిష్యత్తు బాగుంటుందని డాక్టర్ రవికిరణ్ యాదవ్ జన విజ్ఞాన వేదిక నిర్వహించిన సమ్మర్ సైన్స్ క్యాంపు ముగింపు సమావేశం సందర్భంగా తెలియ జేశారు. విద్యార్థులు ఈ వేసవిలో నేర్చుకున్న ప్రతీ అంశాన్ని మీ మీ సబ్జెక్టులలో లాజికల్‌గా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నట్లయితే మీరు ఉన్నత స్థాయికి ఎదుగుతారని చెప్పారు. ఇలాంటి మండువేసవిలో సమయాన్ని వృదా చేసుకోకుండా సరైన శిక్షణను తీసుకున్నందుకు విద్యార్థులుగా మీ అందరిని అభినందిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతీ యాక్టివిటిలో ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు, అలాగే విద్యార్థికి పాల్గొన్నందుకు బహుమతులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో డిఎస్ఓ రఘు, రమణ, హెల్త్ అసోసియేషన్ జిల్లా కమిటి సభ్యులు రమణచారి, స్కూల్ ప్రిన్సిపాల్ దేవేంద్ర, జన విజ్ఞాన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష్, రవీంధర్, కోశాధికారి శ్రీధర్‌బాబు, జిల్లా కమిటి సభ్యులు గంగన్న, ఉమాకాంత్, సంజీవ్‌రెడ్డి, నాగరాజు, లింగారెడ్డి, సురేష్‌లు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :





నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని కుంటాల గ్రామానికి చెందిన రైతు ఆముదారి కృష్ణకు సంబంధించిన మొక్కజొన్న పంట ఆదివారం విద్యుత్ ప్రమాదంలో దగ్ధం అయ్యింది. కోసి కుప్పలుగా వేసిన మొక్కజొన్నపైన ఉన్న విద్యుత్ తీగలు అంటుకుని నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించడంతో మూడు ఎకరాల మొక్కజొన్న పంట కాలిబూడిదైందని, కాగా రూ.2 లక్షల 20 వేల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మార్కండేయ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న మార్కండేయ ఆలయ నిర్మాణానికి ఆదివారం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ రూ. 10116, రాష్ట్ర కమిటి సభ్యులు భోగ వెంకటేశ్వర్లు రూ. 11000 విరాళం అందజేశారు. అంతేకాకుండా ఆలయ నిర్మాణం పనుల్లో తమ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ములుక మల్లయ్య, జిల్లా కోశాధికారి తుమ్మ రాజేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు పెంట సుధాకర్, మేడంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు అల్లే రాజయ్య, నాయకులు కొండబత్తిని గంగాధర్, అల్లే శంకర్, వీరపత్తిని గంగాధర్ పాల్గొన్నారు.

## ఈనెల 25న ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలోని మెట్‌పల్లి, కోరుట్ల, కథలాపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని వివిధ ఎక్సైజ్ సంబంధిత కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు ఈనెల 25న ఉదయం 10.30లకు మెట్‌పల్లిలోని ప్రోహిబిషన్, ఎక్సైజ్‌స్టేషన్‌లో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాధ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఈనెల 25న సంబంధితా సమయానికి మెట్‌పల్లి ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించి బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

## చెరువులో విష ప్రయోగంతో చేపలు మృతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని ఆత్మకూర్ గ్రామ శివారులోని పెద్ద చెరువులో చేపలు మృత్యువాత పడినట్లు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఆదివారం తెలిపారు. ఈమేరకు వారు మాట్లాడుతూ గ్రామంలోని మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత వ్ం అందజేసిన 50వేలు, సంఘం తరుపున 40వేల చేపపిల్లలను వర్షకాలంలో చెరువులో పోసి పెంచుతుండగా ఇటీవల మా చెరువులోని చేపలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనంగా పట్టుకుపోతుండగా పట్టుకోవడానికి ప్రయత్నించగా వారు తప్పించుకుని పారిపోయారు. ఆదివారం చెరువు వద్దకు మత్స్యకారులు చేపల వేట కోసం వెళ్ళగా చేపలు మృతి చెంది నీటిపై తేలాయి. దీంతో ఆందోళన చెందిన మత్స్యకారులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో మందు పోసి చేపలను చంపి ఉంటారాని అనుమానం వ్యక్తం చేస్తూ సంఘ సభ్యులతో కలిసి మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ఓ ఫిర్యాదు చేశారు.

## ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం మాండల గ్రామంలో నిర్మించిన పోచమ్మ తల్లి నూతన ఆలయంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఈనెల 19 నుండి ప్రారంభం కాగా ఆదివారం రోజు ఉదయం 6 గంటలకు ఆలయంలో ప్రత్యేక పూజలు దేవతా మాల మంత్రం భవనం, శాంతి పౌష్నిక భవనం అనంతరం దేవి యంత్ర మూర్తి శిఖర ప్రతి శాప ప్రాణ ప్రతి సభ కార్యక్రమాలను ముత్యాల సంతోష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ప్రతిష్టాప కార్యక్రమానికి వచ్చి పోచమ్మ తల్లిని దర్శించుకుని అన్న దాన కార్యక్రమంలో పాల్గొ న్నారు. మల్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ రామలింగా రెడ్డితో పాటు మానాల గ్రామ సర్పంచ్ నల్లాల లక్ష్మి బుచ్చన్న, ఉప సర్పంచ్ రాజన్న పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## సిరిపెల్లి హెచ్‌లో ఘనంగా బోనాల పండుగ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

కుభీర్ మండల కేంద్రంలోని సిరిపెల్లి హెచ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన హను మాన్ ఆలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్స వాలు ఘనంగా జరుపుకు న్నారు. ఆదివారం రోజున మహిళలు మంగళహారతులతో బోనాలు తలపై పెట్టుకుని డప్పులు తీసుకుని ఊరేగిం పుగా వీది విధిగుండా వెళ్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈనెల 25వ తేదిన అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన చేపట్టనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు సిరిపెల్లి సర్పంచ్ రాజేంధర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపెల్లి సర్పంచ్ రాజేంధర్, కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాన్సన్ నాయక్ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**- చలివేంద్రం ప్రారంభించిన నాయకులు**

పెంబి, ప్రభాతవార్త :



మండుటెండలో ప్రజ ల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని భుక్యా జాన్సన్ నాయక్ యువ సేన సభ్యులు అన్నారు. పెంబి మండల కేంద్రంలో చలివేం ద్రంను ఆదివారం ప్రా రంభించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండలాల్లో భుక్యా జాన్సన్ నాయక్ యువసే సభ్యులు చేపడుతున్న సేవలు చాలా అభినందనీయమని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంబి మండల మహిళా అధ్యక్షురాలు గోదూరి సరోజ, నాయకులు బడుగు మల్లేష్, కోడగంటి నర్స య్య, సుతారి మహేంధర్, చెట్టి ధర్మేంధట్, భీంరెడ్డి, అజయ్, ఖాన్, నవీన్, సతీస్, అహ్మద్ అలీ, బద్దయ్య, గోదూరి భూమేష్, గుండు శంకర్, ఆయా మండలాల నాయకులు కడెం జడ్పిటిసి సభ్యులు పురపాటి శ్రీనివాస్‌రెడ్డి, దిల్దార్ నగర్ సర్పంచ్ స్టీఫెన్, బలగం రమేష్, సాబీర్ పాషా, రాపార్తి లక్ష్మణ్, గోపి గాజుల అజయ్, సుధాకర్, సాయి, నరేష్, పస్తం రాజు, ఎర్రన్న, సాగర్, అర్షద్ ఖాన్, అజహర్, షఫీ, ఫసీ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని వడ్యాల్ గ్రామంలో ఉన్నత పాఠశాలలో 1991-1992 సంవత్స రంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న వారందరూ వడ్యాల్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటుచేసుకున్నారు. వీరందరూ పాఠశాల స్థాయిలో జరిగినటువంటి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ రోజు అంతా ఉత్సా హంగా ఉల్లాసంగా గడిపారు. మిత్రులందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పినటువంటి గురువులను శాలువతో ఘనంగా సత్కరించారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి పట్టణంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా బెల్లంపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో వారికి ఘనమైన నివాళి అర్పించడం జరిగింది. వారు చేసిన సేవలను స్మరిస్తూ వారి ఆలోచనలు వారి స్ఫూర్తి కొనసాగించాలి అని పలువురు నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా 2వ కార్యక్రమం యూత్ డిక్లరేషన్ కరపత్రాలను విడుదల చేస్తూ బెల్లంపల్లి నియోజకవర్గంలోని 16 నుండి 35 సంవత్సరాల వరకు గల యువతీ యువకులు టోల్ ఫ్రీ నెంబర్ 7661899899 మిస్డ్ కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. దీనిలో 60ప్రశ్నలు 60నిమిషాలు ఆన్‌లైన్ క్విజ్ కంపిటేషన్ గెలిచినా నియోజకవర్గం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మహిళా టాపర్లకు ఎలక్ట్రిక్ స్కూటర్లు మొదటి బహుమతి, ల్యాప్‌టాప్ రెండవ బహుమతి, స్మార్ట్ ఫోన్ మూడవ బహుమతి, టాబ్లెట్స్ ఇంకా బహుమతులు కలవు కావున యువత మీ మేధా శక్తిని వినియోగించుకోలరు. అని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఎంఎ నయూమ్, టిపిసిసి మెంబర్ చిలుముల శంకర్, డిసిసి ఉపాధ్యక్షులు తొంగల మల్లేష్, డిసిసి మెంబర్ రొడ్డ శారద, బెల్లంపల్లి నియోజవర్గం కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోచంపల్లి హరీష్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదర్ష్, వర్ధన్, ఓబిసిలో జిల్లా కో చైర్మన్ బండి లక్ష్మణ్, మండల అధ్యక్షులు బాకం మల్లేష్, కన్నెపల్లి మండల అధ్యక్షులు ఎలువుల రోహిత్‌న, ధారిణి సత్యనారాయణ, ఎస్సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రేగుంట రాయలింగు, గాలి శ్రీను, మాధవ్, ఎం.ఎ ఖలీల్, తోటపల్లి సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ సింగరేణి కార్మికున్ని ఇంట్లోకి రానియ్యని కుటుంబీకులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఘటన తమపై పోలీసు కేసు పెట్టాడని రిటైర్డ్ సింగరేణి కార్మికున్ని అతని కుటుంబీకులు ఇంట్లోకి రానివ్వలేదు. కాలువకు దెబ్బ తగిలిందని కాలు నడవ రానియ్యటం లేదని తనను కాపాడాలని రెండు రోజుల క్రితం తన ఇంటికి వెళ్లిన ఓ సింగరేణి రిటైర్డ్ కార్మికున్ని కుటుంబీకులు ఇంట్లోకి రానియ్యని సంఘటన చూసే వారిని కలచి వేసింది. ఈ ఘటన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సింగరేణిలో ఉద్యోగం చేసి ఆరేళ్ల క్రితం పదవి విరమణ పొందిన నక్క రాయలింగు కుటుంబీకులతో గొడవపడి ఆరేళ్ళ క్రితం ఇంట్లో నుంచి వెళ్లి పోయాడు. కాలుకు ఇటీవల దెబ్బ తగలడంతో అరికాలు పాదం పూర్తిగా ఇన్ఫెక్షన్ అయిందని బాధితుడు పేర్కొన్నాడు. కష్టకాలంలో ఉన్న తనను కాపాడాలని కుటుంబీకులను వేసుకున్నా వారు వినకుండా ఇంటి గేటుకు తాళం వేసుకుని తనను ఇంట్లోకి రానియ్యడం లేదని ఆరోపించారు. దీంతో రెండు రోజులుగా చీకట్లో రోడ్డు పై పడుకున్నాని తెలిపారు. అంతే కాదు మండుటెండలోఓ ఎండుతూ వానకు నానుతూ దయదీన స్థితిలో ఉన్నట్లు పేర్కొన్నారు. తను కని పెంచిన పిల్లలు, కట్టుకున్న భార్య కూడా పట్టించుకుకోవడం లేదని బాధితుడు పేర్కొన్నాడు. తనకు న్యాయం చేయాలంటూ బెల్లంపల్లి ఆర్డీవో శ్యామలాదేవికి, బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తగు న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

# అంతర్జాతీయ ఎయిడ్స్ దీప సృత్యంజలి దినోత్సవం

## -ఎయిడ్స్ వ్యాధితో మరణించిన వారి స్మృత్యర్ధం క్యాండిల్ ర్యాలీ

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ శాఖ వారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.సి.సుబ్బారాయుడు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధితో చనిపోయిన వారి యొక్క స్మృత్యర్థం స్థానిక మంచిర్యాలలో క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించారు. బలమైన సంఘీబావాన్ని నిర్మించడానికి, హెచ్.ఐ.వితో జీవిస్తున్న వారిపట్ల ప్రేమ సంఘీబావాన్ని విస్తరించుదాం అనే నినాదంతో "అంతర్జాతీయ ఎయిడ్స్ దీపసృతంజలి దినము" అనేది 1983లో ప్రారంభమై ప్రతి సంవత్సరం మే నెలలో 3వ ఆదివారం ఈ కార్యక్రమాన్ని 115 దేశాలలో సుమారు 1,200 కమ్యూనిటీ సంస్థల ద్వారా నిర్వహించబడుతుందన్నారు. ఇది 40వ అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యాంజలి దినము ఈ సంవత్సరం హెచ్. ఐ.డి.తో జీవిస్తున్న వారిపట్ల ప్రేమను పంచుదాము, మరణించిన వారిపట్ల సంఘీబావం తెలుపుదాము. "కమ్యూనిటీలను బలపరు చుదాము" అనే నినాదంతో ఈ స్మారక దినాన్ని జరుపుకుం టున్నామన్నారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఏఆర్‌టి కేంద్రాలలో చికిత్స మందులు ఇవ్వబడుతున్నాయి. పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వంలో వివిధ శాఖలు వివిధ పథకాల ద్వారా హెచ్ఐవి/ ఎయిడ్స్ తో జీవిస్తున్న వారికి సేవలతో పాటు మంచి న్యూట్రిషన్ సహకారం కూడా అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మంచిర్యాల కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది.

1. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిని అంతం చేయడంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు వివిధ సంఘాలు, యువత, ప్రభుత్వ, ప్రభుత్వేతర అధికారులు, జిల్లా స్థాయి హెచ్.ఐ.వి పాజిటివ్ నెట్‌వర్క్, ప్రతినిధులు, దాతలను పాల్గొనేలా చేయడం క్రొవ్వొత్తులతో సంఘీబావం తెలియజేయడం

2. వ్యాధికి చికిత్స నివారణ కల్పించడం. అది మన జీవితాలను ఎలా ప్రభావితం చేస్తుంది అనేది తెలియపరచడం

3. హెచ్.ఐ.వితో జీవిస్తున్న వ్యక్తులను వారి జీవన వైవిధ్యంలో వారి కోసం నిలబడేలా శక్తివంతం చేయడం

4.కళంకం వివక్ష లేని జీవితాన్ని జీవించే హక్కు కల్పించడం

5.సోషల్ మీడియా, ఫేస్‌బుక్, ట్విట్టర్‌లో క్యాండిల్ లైట్ మెమోరియల్ డే 2023 అని ట్యాగ్ చేసి మీ అనుభవాన్ని పంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారి బి. వెంకటేశ్వర్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సూపర్‌వైజర్ వి.అనిల్ కుమార్ పిటిడి శ్రీనివాస్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది స్వచ్ఛంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడు కలను ఆదివారం నిర్వ హించారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద రాజీవ్‌గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేశారు.ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ హాయంలో పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరిందని అన్నారు.భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగనభట్ల దినేష్,వేముల రాజేష్,సింహరాజు ప్రసాద్,రఫీయొద్దీన్,మొగిలి తదితరులు పాల్గొన్నారు..

# మంచిర్యాల వార్త

## మురుగు నీరు ఇళ్లలోకి చేరి కంపు కొడుతున్న కాంట్రాక్టర్ బస్తీ

### -పట్టించుకోని అధికారులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డు కాంట్రాక్టర్ బస్తీలో గత నాలుగు రోజులుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజిలు నిండి పోయి మురుగు డ్రైనేజి వాటర్ ఇళ్లలోకి వస్తే పట్టించుకునే నాథుడే లేడు మూడు రోజులుగా సంబంధిత మున్సిపల్ అధికారులకు ఫోన్ చేస్తే ఇదిగో పంపిస్తున్న అదిగో పంపిస్తున్నాము అని చెప్పడం గాని ఇంతవరకు వచ్చి చూసిన వారు లేరు గత నాలుగు రోజులుగా ఇళ్లలోకి చేరిన మురుగునీటితో నరకయాతన అనుభవిస్తున్న బాధిత కుటుంబాలు. 15 రోజుల క్రితం మంచిర్యాల జిల్లా సబ్ కలెక్టర్ వచ్చి చూసి వెళ్లడం జరిగింది. పది రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ బస్తీలో పర్యటించి వెళ్లడం జరిగింది. ఇప్పటివరకు బస్తీలోని ఏ ఒక్క సమస్యపై పట్టించుకోవడం గమనార్హం. జిల్లా సబ్ కలెక్టర్ వచ్చి చూసి వెళ్లినా కానీ సమస్యలు తీరకపోతే ఇంకా మాగోడు ఎవరితో చెప్పుకోవాలని వాపోతున్న కాంట్రాక్టర్ బస్తీ వాసులు.

## లక్షెట్టిపేటలో రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని స్థానిక విశ్రాంతి భవన్‌లో మాజీ ప్రధాని, భారతరత్న, రాజీవ్ గాంధీ చిత్రపటానికి 32వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసే అందరి మన్నలు పొందిన వ్యక్తి రాజీవ్‌గాంధీ అని, ప్రధానమంత్రిగా దేశాన్ని అభ్యుదయ పథంలో నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్,06 పట్టణ అధ్యక్షుడు ఎం.డి ఆరిఫ్, మండల అధ్యక్షుడు పింగళి రమేష్, కౌన్సిలర్ రందేనేని వెంకటేష్, సందల్లా సురేష్,, శ్రీధర్, హాజీ నవాబ్, మాజీ ఎంపీటీసీ మడిపెల్లి స్వామి, సూరం చంద్రమౌళి, ఉత్తుర రవీందర్, అమీర్, రాజేష్, పెరుగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు గడ్డివాము పంపించిన గొల్లపల్లి 1వ వార్డు మెంబర్ అనూష-సతీష్


గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన 1వ వార్డు సభ్యులు సందవేని అనూష-సతీష్ వేములవాడ రాజన్న ఆలయంలో గోవులకి సరిపడ ఆహారం (గడ్డి ) లేదని సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని తనకున్న పొలంలో స్వయంగా మిషన్‌తో గడ్డి కట్టలు కట్టించి ఆ గడ్డి కట్టలను వేములవాడ రాజన్న ఆలయంలోని గోశాలకి ట్రాక్టర్ ద్వారా తరలించారు.విషయం తెలుసుకున్న వైస్ ఎంపిపి ఆవుల సత్యం,నల్ల నర్సింహారెడ్డి సందవేని అనూష-సతీష్‌లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్ర మంలో లక్కాకుల సంజీవ్,రాపల్లి రాజిరెడ్డి,నల్ల మహిపాల్, తమ వంతు సహకారాన్ని అందించారు

# జక్కాపూర్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

సిర్పూర్(టి), ప్రభాతవార్త :

సిర్పూర్(టి) మండలంలోఇన జక్కాపూర్ గ్రామంలో శనివారం రాత్రి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అని పేర్కొన్నారు. అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని కొని యాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్, కౌటాల ఎంపీపీ విశ్వనాథ్, సర్పంచ్ పిప్రే ప్రభాకర్, చునార్కర్ ఉమాజి, కిషోర్, ఎల్ములే శంకర్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

## కొలతల ప్రకారమే పనులు చేయాలి

జైనూర్, ప్రభాతవార్త :



ఉపాధి హామీ పనులను కొలతల ప్రకారమే కూలీలు పనులు చేయాలని ఈజీఎసన టెక్నికల్ అసిస్టెంట్ గులాబ్ సింగ్ అన్నారు. ఆయన అధివారం మండలంలోని పోచంలొద్ది గ్రామ పంచాయతీలో కూలీలు చేస్తున్న ఉపాధి పనులను కొలతలు తీసుకున్నారు. పనుల్లో తేడాలు రాకుండా చూడాలని కొలతల ప్రకారం పనులు చేస్తే డబ్బులు కూడా సక్రమంగా వస్తాయని అన్నారు. అనంతరం ఆ గ్రామంలో కూలీలతో సమావేశం ఏర్పాటు చేసి చెట్ల పెంపకం నీలగగతిరి చెట్ల పెంపకం వల్ల వచ్చే లాభాలు గురించి అవగామన కల్పించారు. ప్రజలు చెట్ల పెంపకంపై దృష్టి సారించాలని చెట్ల పెంపకం వల్ల ఎంతో లాభం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, సీనియర్ మేట్లు, కూలీలు, ప్రజలు పాల్గొన్నారు .

## ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మసాడి గోపాల్ రావు

ఇల్లందకుంట, ప్రభాత వార్త:



ఇల్లంద కుంట మండల కేంద్రంలో ఆదివారం ఫెర్టిలై జర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అందరూ సమావేశమై అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా మసాడి గోపాల్ రావు ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా జంగా శ్రీనివాస్, జనరల్ సెక్రటరీగా ముశ్యం రామకృష్ణ, కోశాధికారి గన్ను భాస్కర్, గౌరవ సలహాదారుగా చందా చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షునిగా ముశ్యం కాశీనాథం నియమి తులైన్నారు. ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ.... తనపై ఎంతో నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు తన తోటి డీలర్లుకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. వారు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని, అలాగే అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## భూమయ్య సేవలు ఆదర్శనీయం

**సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్**

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలో సీనియర్ సిటిజన్స్‌కు సేవలు అందిస్తూ,ఆధ్యాత్మిక సేవల్లో తరిస్తున్న ఎలగందుల భూమయ్య సేవలు వెలకట్టలేనివని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.ఆదివారం భూమయ్య దంపతుల 51వ వివాహ వార్షికోత్సవం వేడుకలను ఆయన స్వగృహంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి హరి అశోక్‌కుమార్ వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన కల్పించారు.తమ సంఘంలో సభ్యుల ప్రతి ఒక్కరి పుట్టినరోజు,వివాహ వార్షికోత్సవం వేడుకల్ని తమ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షుడు ఎండి యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి బి.కరుణ, నాయకులు సామ సత్యనారాయణ,కొండాపూర్ యాకూబ్, ఎక్బాల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కార్యదర్శి మురళీధర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జువ్వాడి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ గాంధీ, నెహ్రూ కుటుంబం నుండి మూడవ వ్యక్తిగా గొప్ప రాజకీయ వారసత్వనేపథ్యం, దిగ్గజ నేతలతో కూడిన ఉన్నత కుటుంబంలో జన్మించిన రాజీవ్‌గాంధీ దేశాన్ని కొత్త దిశగా నడిపించారాని, టెలిక మ్యూ నికేషన్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్ళిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకోచ్చిన రాజీవ్‌గాంధీ నవసమాజ స్థాపన కోసం కృషి చేశారాని, భారతదేశ 6వ ప్రదానిగా 1984, అక్టోబర్ 32న తల్లి ఉక్కు మహిళ ఇందిరాగాంధీ మృతితో ప్రజల అభీష్టం, పార్టీ కార్య కర్తల ఆకాంక్ష మేరకు రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి వచ్చారాని తెలిపారు. రాజీవ్‌గాంధీ శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు చేసిన మానవ బాంబు దాడిలో దేశం కోసం మృతి చెంది అమరుడయ్యాడాని ఆయన వర్ధంతి మే 21న జాతీయ తీవ్రవాద వ్యతిరేక వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, ముకిమ్, కమ్మ శంకర్, చెన్నూరి శివ, కోటీశ్వర్‌రెడ్డి, జెట్టి లక్ష్మన్, హరీష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

**-టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయనమి టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు తెలిపారు. ఆదివారం రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన చి త్రపటానికి సుజిత్‌రావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సుజిత్‌రావు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత దేశంలోనే ఐటి రంగానికి నాంది పలికి కోట్లాది మంది యువకులకు ఉపాధి కల్పించి రాజీవ్‌గాంధీ అద్యుడయ్యాడని తెలిపారు. ఓటు హక్కు వయస్సు 21సం.ల నుంచి 18సం.లకు కుదించి యువతకు ఓటు హక్కు కల్పించాడాని దేశంలో పంచాయితీ రాజ్ వ్యవస్థ తీసుకవచ్చి గ్రామాలకు ఒక రూపు తీసుకవచ్చిన మహానుభావుడని కొనియాడారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తుందని రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా, ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎఆర్ అక్బర్, నాయకులు మహ్మద్ రాజీ, కల్లెడ గంగాధర్, న్యావనంది నర్సయ్య, మహ్మద్ ఫక్రీద్దిన్, బైండ్ల శ్రీకాంత్, సాగర్, రాజు,ముద్దం ప్రశాంత్, కోరె రాజు, ముజిద్, సాయి, విఘ్నేష్, శాజబ్, సాయిరాం పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## దారుల్ అన్సార్ సెక్రటరి ముఫకం అహ్మద్‌కు సన్మానం

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :



కాగజ్‌నగర్‌కు చెందిన దారుల్ అన్సార్ సెక్రటరి మహ్మద్ ముఫకం అహ్మద్ ఉమ్రా ముగించుకుని తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ముఫకం అహ్మద్ సౌదీ అరేబియా ఉమ్రాకు వెళ్లి స్వగ్రామం కాగజ్‌నగర్‌కు చేరుకున్న సందర్భంగా వారికి తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరి అబ్దుల్ జమీల్‌తో పలువురు ఆయనను కలిసి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డివిజన్ సీనిరియర్ రిపోర్టర్ షఫిఉల్లా, సహారా స్టాప్ రిపోర్టర్ వసీఖాన్, సలావుద్దీన్, సయ్యద్ షుజాత్ అలీ,తదితరులు ఉన్నారు.

## నేటి కేజీబీవీ యుఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ధర్నాను జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

కేజీబీవీ యుఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు కుమ్రం భీం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం 9 గంటలకు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైద్యశాంతి కుమారి, సోయం ఇందురావులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు సాధించుకున్న హక్కులు సైతం పోరాటాల ద్వారా సాధించుకున్నామని గుర్తు చేశారు. ఈ ధర్నాలో జిల్లాలోని 70 నుండి 100 మంది కేజీబీవీ/ యుఆర్ఎస్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు.

## హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

జైనూర్, ప్రభాతవార్త :

పాత కక్షలతో హత్యాయత్నానికి పాల్పడిన మోహిన్ పుర చెందిన ముజామిర్‌పై కేసు నమోదు చేసినట్లు జైనూర్ ఎస్ఐ మధుకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జైనూర్ మోహిన్ పుర చెందిన షేక అమీర్ నూతన ఇల్లు కడుతుండగా ఇంటి స్లాబ్ పై పిల్లర్ రాడ్లకు విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసి పాత కక్షలతో అదే కాలనీకి చెందిన ముజమీర్ తనకు హత్య చేయడానికి కుట్ర పన్నాడని షేక్ అమీర్ ఫిర్యాదులోపేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. పిల్లర్లకు ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు మేస్త్రీ గమనించి చెప్పకపోతే తన ప్రాణం పోయేదని ముజామీరన హత్య చేయడానికి కుట్ర చేశారని వైర్లు అమర్చి పరారయ్యాడని, ఈ విషయం కుల పెద్దలకు చెప్పడం జరిగిందని ఎస్సై తెలిపారు. షేక్ అమీర్ ఫిర్యాదు మేరకు నిందితుడైన ముజమీర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్ తెలిపారు.

## వృద్ధాశ్రమానికి రూ.12 వేలు అందజేత

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం గుట్ట ప్రక్కన శివనగర్ కాలనీలో ఉన్న శివగాయత్రి అనాథ వృద్ధాశ్రమునకు అనుబంధంగా ఏర్పాటైన అనాథ పిల్లల ఆశ్రమ గదుల నిర్మాణం కోసం మంచిర్యాల జిల్లా దండెపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కొండి రజిత (అమిత్ హాస్పిటల్ నర్స్,జగిత్యాల) జన్మదినం సందర్భంగా వారి భర్త కొండి నవీన్‌కుమార్ రూ.7 వేలు ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్‌కు అందించారు.అలాగే కరీంనగర్ పట్టణంలోని కాపువాడకు చెందిన బొల్లం ఈశ్వర్ చందర్ కుమారుడు బొల్లం అరవింద్ (ప్రస్తుతం సింగపూర్‌లో నివాసం) ఆశ్రమ బ్యాంకు ఖాతాకు రూ.5 వేలు నగదు పంపించారు. ఈ కార్యక్రమంలో సాంబారి లక్ష్మి-మల్లేష్, బాపురెడ్డి, సుదర్శన్,సత్తయ్య,సునీత,ఎనుగుర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏర్పాటుకు కీలక భూమిక పోషించిన శ్రీధర్‌బాబు

**- నేడు మంథనికి వస్తున్న ఎమ్మెల్యే**

**- భారీగా స్వాగత ఏర్పాట్లు చేయనున్న కాంగ్రెస్ శ్రేణులు**

మంథని - ప్రభాతవార్త



కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏఐసిసి అధిష్టాన వర్గం ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబును కర్నాటక రాష్ట్రంలోని హైదరాబాద్ కర్నాటక ప్రాంతానికి ఇంఛార్జీగా నియ మించగా గత కొద్ది నెలల నుండి అక్కడే ప్రత్యేక దృష్టి సారించి దాదాపు నెల రోజుల నుండి అక్కడే మకాం వేసి తన రాజకీయ చతురతతో వ్యవహారించి కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో శ్రీధర్‌బాబు కీలక భూమిక పోషించి నేడు మంథని నియోజకవర్గమునకు వస్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. కర్నాటక రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో తనకు కేటాయించిన ప్రాంతంలో ప్రత్యేకంగా సమావేశాలతో పాటు కార్యకర్తల సమావేశాలునిర్వహించి కా ంగ్రెస్ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపారు. అంతకు ముందు రాహూల్‌గాంధీ జోడోయాత్రలో కర్నాటక ప్రాంతంలో జరిగిన సమయంలో శ్రీదర్‌బాబు కీలకపాత్ర పోషించారు. హైదరాబాద్ కర్నాటక ప్రాంతంలో జరిగిన జోడోయాత్ర పూర్తిస్తాయిలో విజయవంతం కావటంతో కాంగ్రెస్ అధిష్టానం శ్రీధర్‌బాబును అభినందించారు. అదే స్ఫూర్తిగా శాసనసభ ఎన్నికల్లో పార్టీ క్యాడర్‌ను ఒక్కతాటిపైకి తీసుకవచ్చి అధిష్టానం ఎంపికి చేసిన అభ్యర్థుల విజయానికి కృషిచేశారు. హైదరాబాద్ కర్నాటక ప్రాంతంలో మెజార్టీస్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవటంలో కీలక భూమిక పోషించిన శ్రీధర్‌బాబును అధిష్టానం అభినందించింది. అదేవిధంగా కర్నాటక రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు సమయంలో చేసిన ప్రమాణస్వీకారంలో ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే, రాహూల్‌గాంధీ, ప్రియాంకగాంధీలతో పాటు శ్రీధర్‌బాబుకు వేదికపైన కూర్చునే అవకాశం ఏఐసిసి కల్పించింది. ఇదిలా ఉండగా ఒక పక్క కర్నాటక ఎన్నికల ప్రచారంలో పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్న శ్రీధర్‌బాబు తన స్వంత నియోజకవర్గమైన మంథనిపైన దృష్టిసారించిఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమ స్యలపైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉన్నతాధికారులకు,, ప్రభుత్వానికి నివేదికలను పంపిస్తూ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించటంతో తనదైన శైలితో వ్యవహించారు. కాగా నేడు సోమవారం మంథని నియోజకవర్గమునకు వస్తున్నసందర్భంగా నియోజకవర ్గం ప్రారంభ గ్రామమైన కమాన్‌పూర్ మండలం సబితం నుండి మంథని నియోజకవర్గం కేంద్రం వరకు కాంగ్రెస్ శ్రేణులుభారీ స్వాగత ఏర్పాట్ల చేపట్టారు. దీనిలో బాగంగా కాంగ్రెస్‌నాయకులు బైక్‌ర్యాలీలతో పాటు వివిధ రూపంలో స్వాగతం పలుకటానికిఏర్పాట్లు చేసుకున్నారు. ఈ స్వాగత కార ్యక్రమంలో భూపాలపల్లి,పెద్దపల్లి జిల్లాల కాంగ్రెస్‌నాయకులు అధికసంఖ్యలో పాల్గొనే విధంగాఏర్పాట్లు చేసుకుంటున్నారు.



# ఎన్నికల సమయంలో ఆలోచనతో ఓట్లువేయాలి

**- ధర్మారం ప్రజల ఆలోచన అందరికి ఆదర్శం**

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని రూరల్ - ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ప్రజలు ఆలోచన చేయాలని ఎవరికి ఓట్లువేసే మనం బాగుపడుతాం అనేది ఆలోచించి ఓట్లువేయాలని మంథని మండలం ధర్మారం గ్రామ ప్రజలు చేసి ఆలోచన అందరికి ఆదర్శంగా ఉండాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం మండలంలోని గద్దలపల్లి గ్రామపంచాయతీ లోని దర్మారం గ్రామప్రజలు ప్రత్యేక ంగా సమావేశమై వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పుట్ట మదును గెలిపించుకుంటామిన సామూహికంగా ప్రతిజ్ఞ చేసే కార ్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజలు ఆలోచన చేసి ఓట్లు వేయకపోవటం మూలంగా ఒకే కుటుంబం చేతిలోకి అధికారం పోయిందన్నారు. గెలిచిన ఎమ్మెల్యే పేదల ఆకలిని, కష్టాలను పట్టించుకోవటం లేదన్నారు. తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం కలి ్పస్తే అనేక అభివృద్ధి పనులు చేసిచూపించటం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాల్లో తాను చేసిన సేవలు ప్రజల కళ్లముందు ఉన్నాయని ప్రజలు వీటిని గుర్తించాలన్నారు. ధర్మారం ప్రజలు చూపినసూ ్ఫర్తిని నియోజకవర్గంలోని అని ్న గ్రామాల ప్రజలు చూపాలన్నారు. సర్పంచ్‌గా గెలువాలంటే అభ్యర్థి కుల బలం చూస్తామని అదేవిధంగా ఎమ్మెల్యే అభ్యర్థి విషయంల ఎందుకు చూడటం లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినను ప్రజల మద్యనే ఉన్నానని, ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి పట్టణాలనకు పరిమితమైయ్యాడని ఆయన అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల్లో ఆలోచన చేసి సరైన నాయకున్ని ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్‌తో పాటు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యా ఉద్యోగాల్లో న్యాయం కోసమే ఎస్సీ వర్గీకరణ

**- జాతి విముక్తి పోరాటంలో మాదిగ యువత ముందుండాలి**

**- ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందుల నరేష్ మాదిగ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



విద్యా ఉద్యోగాల్లో న్యాయమైన వాటా సాధించడం కోసమే ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని పోరాడుతున్నామని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందుల నరేష్ మాదిగ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు గోవిందుల నరేష్ మాదిగ హాజరై మాట్లాడారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలను ఒక్క కులమే దోచుకుంటుందని అన్నారు. అందుకే గత డెబ్బై అయిదేళ్ల కాలంలో దళితుల మధ్య సమానత్వం రాలేకపోయిందని అన్నారు. జనాభా ప్రాతిపదికన సమానంగా రిజర్వేషన్లు పంపిణీ చేసే విధానం లేకపోవడం వల్ల ఒక్క కులం మాత్రమే ఎస్సీలలో అభివృద్ధిలోకి వస్తే మిగతా కులాలు వెనుకబడిపోయాయని అన్నారు. అందువల్ల ఎస్సీ రిజర్వేషన్లు అన్ని కులాలకు లభించేలా వర్గీకరణ సూత్రాన్ని అమలు చేయాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగలు రాజీ లేని పోరాటం చేస్తున్నామని అన్నారు. పాలకుల నిర్లక్ష్యం, మోసం వల్ల లక్ష్య సాధన ఆలస్యమవుతుందని అన్నారు. ఈ పోరాటాన్ని గెలిపించడానికి మాదిగ యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అందుకోసం ప్రతి గ్రామంలో ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు. అతి త్వరలోనే హైదరాబాద్ కేంద్రంగా లక్షలాది మంది మాదిగలతో పాలకులకు సత్తాను చాటి చెప్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి మంథని సామ్యేల్ మాదిగ, జిల్లా కో ఆర్డినేటర్ అంబాల రాజేందర్ మాదిగ, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి మంద రవి కుమార్ మాదిగ, పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌ఛార్జి తాండ్ర శ్రీనివాస్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జి పల్లె బాబు మాదిగ, కాసిపేట రాజయ్య మాదిగ, మంథని మండల అధికార ప్రతినిధి మంథని లింగయ్య మాదిగ, సింగారపు సుధాకర్, అంబాల నరేష్ మాదిగ, సింగారపు అశోక్ తదితరులున్నారు.

# రానున్న ఎన్నికల్లో విజ్జన్న గెలుపు కొరకు కృషి చేయాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



రానున్న శాసన సభ ఎన్నికల్లో పెద్దపల్లి అసెంబ్లీ నుంచి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కాంగ్రెస్ బూత్ స్థాయి సమావేశం స్థానిక పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా లేరని, విచ్చలవిడిగా అవినీతి జరుగుతుందని, సుల్తానాబాద్‌లో అభివృద్ధి కుంటుపడిందని, ఎవరికి వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రతి కాలనీలో ఎనో ్న సమస్యలు నెలకొన్న గాని పట్టించుకున్న నాథుడు ఎవరూ లేరని సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికునిగా పని చేసిన విజ్జన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకొని మన సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలుక సతీష్, మున్సిపల్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్, కిషోర్, రాయలింగు, రాజయ్య, రఫీక్, పోశాలు, మోబిన్, రాజమల్లు, శ్రీధర్, మణిదీప్, కాంగ్రెస్ కార్యకర్తలున్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకులు అ న్నారు. రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని పట్ట ణంలోని స్థానిక చౌరస్తా వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను స్థాపించి భారత దేశ ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందించిందని అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశ ప్రజలు, దేశం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన గొప్ప కుటుంబం అని అన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని, ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, మండల అధ్యక్షులు చిలుక సతీష్, పన్నాల రాములు, కుమార్ కిషోర్, చింతల రాజు, రాజయ్య తదితరులున్నారు.

# దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ సేవలు ఎనలేనివి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

దేశానికి ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు ఎనలేనివని కాంగ్రెస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్ అన్నారు. భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని కాంగ్రెస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళి అర్పించారు. దేశంలో సాంకేతిక విప్లవం రాజీవ్ గాంధీ చలువతోనేనని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూషణవేన రమేష్ గౌడ్, తాడూరి శ్రీమాన్, దొడ్డుపల్లి జగదీష్, సంపత్, తూముల సు భాష్, తుల మనోహర్ రావు, వేముల రాజు, పూదరి చంద్రశేఖర్, సయ్యద్ మస్రత్, బండారి సునీల్ గౌడ్, నాంసాని శ్రీనివాస్, హకీం, మేరాజ్ మసూద్, అక్బర్ అలీ, ఖాజా, మునీర్, రహూఫ్ ఉల్లా ఖాన్ తదితరులున్నారు.

# తరుగు పేరిట రైతులకు కుచ్చుటోపి..!

**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహాకుల నిర్వాకం**

**-లబోదిబోమంటున్న రైతులు**

**-కనగర్తిలో ధాన్యం కొనుగోళ్లను అడ్డుకున్న రైతులు**

**-200 గ్రాముల అధికంగా తూకం**

కోనరావు పేట,ప్రభాతవార్త

వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తరుగు పేరిట నిర్వహకులు రైతులకు కుచ్చుటోపి పెడుతున్నారు. ఒక్కో బస్తాకు అదనంగా 200 గ్రాములు తూకం వేస్తూ రైతులను దోపిడికి పాల్పడుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం రైతుల నుంచి ఎలాంటి అదనంగా వసూల్ చేయవద్దని, నిబంధనలు విరుద్దంగా కొనుగోలు చేపడితే చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికి, క్షేత్రస్థాయిలో అలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రైతుల సంక్షేమం కోసం పని చేసే కోనరావుపేట సింగిల్ విండో కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అధికంగా తూకం వేస్తూ, రైతులను దోచుకుంటున్నారు. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలోని కోనరావుపేట సింగిల్ విండో కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో బస్తాకు అదనంగా 200 గ్రాముల తూకం వేస్తున్నారు. దీనిని అలస్యంగా గమనించిన, రైతులు ఆదివారం కొనుగోళ్లను అడ్డుకున్నారు. ఎందుకు అదనంగా తూకం వేస్తున్నారని నిర్వహకులను నిలదీ యగా, మిల్లులకు తరలించిన తర్వాత తరుగు ఎక్కువగా పోతుందని అందుకే ఎక్కువ తూకం వేస్తున్నామని చెబుతున్నారని రైతులు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం బస్తాకు 40 కిలోల 600 వందలు మాత్రమే వేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి, మిల్లులుకు తరలించే సమయంలో మరో 2 కిలోలు అదనంగా వేసినప్పటికి రైతులు పట్టించుకోవడం లేదు. కానీ ఇదంతా తీసుకున్నప్పటికి, తూకంలో లోపం ఉందనీ, మరో 200 గ్రాములు అదనంగా తీసుకోవడం ఏమిటని రైతులు నిర్వహకులను నిలదీశారు. తూకం సరిచేసుకునే వరకు కేంద్రంలో కొనుగోళ్లు నిలిపివేయాలని అడ్డుకున్నారు. దీంతో చేసేది ఏమి లేక నిర్వహకులు కొనుగోళ్లు నిలిపివేశారు. కాగా ఇప్పటికే ఆకాల వర్షాలతో వరి పంట దిగుబడులు కొల్పొయిన రైతులు, పుట్టేడు దుఖఃలో ఉన్న ఉండగా, ములిగే నక్కపై తాటికాయపడ్డట్టు చందంగా తయారైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిల్లర్లు తప్పు చేస్తే, సరిచేయాల్సిన సింగిల్ విండో నిర్వహకులు, వారే రైతుల నుంచి అధికంగా తూకం వేసి మోసం చేయడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కొనుగోళ్ల పై ఉన్నతాధికారులు దృష్టి సారించి, సక్రమంగా తూకం వేసి, తూకం మిషన్‌లను సరి చేసి, కొనుగోళ్లు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

# సర్కార్ దవాఖాన... స్వీపర్ చికిత్స

కోనరావు పేట,ప్రభాతవార్త

**-డాక్టర్‌గా అవతారమెత్తిన స్వీపర్**

**-గాయాలపాలయైనా దంపతులకు ప్రథమ చికిత్స**

**-ఆదివారం పత్తా లేని వైద్య సిబ్బంది**

**-పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు**

సర్కారు దవాఖానలో ఇరువై నాలుగు గంటలు మెరుగైనా వైద్య సేవలందించడంతో పాటు వైద్యలు, సిబ్బంది అందుబాటులో ఉండి ఉత్తమ సేవలందిస్తున్నామని అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం క్షతగాత్రులకు అలాంటి వైద్య సేవలు అందడం లేదు. ఆదివారం అయితే చాలు పత్తా లేకండా వైద్య సిబ్బంది పోతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వీపర్ ఎల్లవ్వ డాక్టర్‌గా అవతారమెత్తి, ప్రమాదంలో గాయపడ్డ దంపతులకు ప్రథమ చికిత్స అందించారు.





చందుర్తి మండలం ఎనగంటి గ్రామానికి చెందిన దంపతులు ద్విచక్ర వాహనం పై కోనరావుపేట మండల కేంద్రంలోని తమ బంధువుల ఇంటికి వెళ్లుతున్న సమయంలో బస్టాండ్ ప్రాంతంలో బాలుడు అడ్డు రావడంతో అదుపు తప్పి వాహనం పై ఉన్న దంపతులు కిందపడి గాయాలపాలయ్యారు. దీంతో సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉదయం పూట చికిత్స కోసం స్థానికులు తీసుకెళ్లారు. కాగా అప్పటికి ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది ఎవరూ లేకపోవడంతో స్వీపర్ ఎల్లవ్వ డాక్టర్ పాత్రపోషించింది. గాయాలు అయిన బాధితులకు ప్రథమ చికిత్సగా అందించింది. గాయాలు అయినచోట అయోడిన్ పూసి, వైద్య సేలందించింది. కాగా ఇదంతా స్థానికులు సెల్‌ఫోన్‌లో తీసి విలేకర్లకు పంపించారు. నిత్యం వైద్యులు,వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండకుండా ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఆదివారం అయితే చాలు మరింతా ఆధ్వాన్నంగా తయారైందని అంటున్నారు. అత్యవసర సేవలు అందించాల్సి ఉన్న వైద్య సిబ్బంది అందుబాటులో లేకుండా ఉన్నారని, పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. అందుబాటులో వైద్య సిబ్బంది పై చర్యలు తీసుకోని, ఇరువై నాలుగు గంటలు వైద్య సేవలందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వివోఏల సమస్యలను పరిష్కరించాలి

**- డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త :

వీవోఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో గత 16 రోజులుగా వివోఏలు చేస్తున్న నిరవదిక దీక్షలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ దీపికలుగా సీఏలుగా, వీవోఏలుగా మహిళా గ్రూపులకు, ఐకెపిలకు చేదోడువాదోడుగా మహిళా సంఘాలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తున్న వీవోఏలు 3900 రూపాయల చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకుంటూ వస్తున్న సందర్భంలో మారుతున్న కాలానికి అనుగుణంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల కారణంగా కుటుంబాలు గడవని పరిస్థితులలో నెలకు 18 వేల రూపాయల గౌరవ వేతనం ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో వివోల కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే వారికి తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు ఇచ్చేదని అదేవిధంగా వారి కుటుంబానికి ఆసరాగా 70 వేల రూపాయలు ఇచ్చే విధానం ఉండేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వం అనేక రకాలుగా పార్టీ కార్యక్రమాలకు వాడుకొని ఇప్పుడు వారి కుటుంబాలను రోడ్డున పడేయడం బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసి మ్యాకల గణేష్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల సంతపూరి బాలకృష్ణారెడ్డి, నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, బొజ్జ మల్లేశం, దారం చంద్రం, దబ్బెటి వెంకన్న, పోతరాజు రవి, ఉలిసే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో పట్టణ కాంగ్రెస్ అధ్వర్యంలో రాజీవ్ గాంధీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో ఐటి రంగానికి పునాదులు వేసి,పంచాయితీ రాజ్ వ్యవస్థని తీసుకొచ్చిన నాయకుడు అని అన్నారు. మహిళలకు,దళితులకు గిరిజనులకు ,మైనార్టిలకు రాజీకయ శక్తి అందిచిన భారతరత్న మాజి ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజి జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, అకునూరి బాల్‌రాజ్, సూర దేవరాజ్, శ్రీరాముల వేంకటేశ్, నక్క నర్సయ్య, చక్రవర్త, మంగా కిరణ్, రాములు, శ్రీనివాస్, వెంకటేశం, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# జనపాల శంకరయ్యకు చిలుముల మల్లవ్వ రాజయ్య పురస్కారం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల జిల్లా కవులకు ఖిల్లా అని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. అదివారం జడ్పి క్యాంప్ కార్యాలయంలో కవి జనపాల శంకరయ్యకు చిలుముల మల్లవ్వ రాజయ్య స్మారక సాహితి పురస్కారం జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అందజేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జనపాల శంకరయ్య లంబాడీల జీవితం సాహిత్యంపై పరిశోదన చేయడంతో పాటు వివిధ ప్రకియల్లో రచనలు చేశారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వంతో కవులను,కళాకారులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేస్తుందని అన్నారు. కుల వృత్తులకు కూడ ప్రాధాన్యత ఇస్తు వృద్ధిలో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల తెలంగాణ గ్రాడ్యూట్స్ ఆసోసియోషన్ అధ్యక్షుడు చిలుముల జయవర్ధన్,తెలంగాణ వివేక రచయిత సంఘం అధ్యక్షుడు వాసరవేణి పరశురాం, సిసాస ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల నర్సింగంగౌడ్ అధ్యక్షతన రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్ యుగానికి ఆద్యుడు, ఓటు హక్కు వయస్సు 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు కుదించి యువతకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అన్నారు. దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ తీసుకువచ్చి గ్రామాలకు ఒక రూపు తీసుకువచ్చిన మహానుభావుడు, భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగంగౌడ్, మండల ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ శ్రీకాంత్‌గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, సీనియర్ నాయకులు సామల గణేష్, చిలుక శ్రీనివాస్, మామిడాల విజయ్, ఎండీ సలీం, పయ్యావుల శ్రీకాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రానికి చెందిన మార్త గౌరయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 24,500 చెక్కును ఆదివారం సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల వైద్యం కోసం ఆర్థికసాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతరాజు నగేష్, సిరికొండ మల్లయ్య, నాయకులు మార్త గంగాధర్, మర్రి రాములు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలకు సర్వం సిద్ధం

## -జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లాలో ఈ నెల 22 నుండి 24 వతేదీ వరకు జరుగనున్న సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలకు అన్ని ఏర్పాట్లతో సిద్దంగా ఉన్నామని జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లాలోని మందమర్రి, మండలం, రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో జిల్లా స్థాయి పోటీల కొరకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఈ నెల 22 నుండి 24 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 22వ తేదీ ఉదయం 7గం॥ల నుండి 8గం॥ల వరకు పోటీలో



పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారుల వివరాలు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని, 8 నుండి 8.45 గం॥ల వరకు డ్రా అనంతరం 9గం॥లకు పోటీలు ప్రారంభించడం జరుగుతుందని, 8నుండి 8.45గం॥ల వరకు డ్రా అనంతరం 9గం॥లకు పోటీలు ప్రారంభించడం జరుగు తుందని తెలిపారు. ఈ నెల 22వ తేదీన మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌లో గల ఠాగూర్ స్టేడియంలో ఉదయం 9గం॥ల నుండి 11గం॥లకు వరకు, మధ్యాహ్నం 3గం॥ల నుండి రాత్రి 8గం॥ల వరకు వాలీబాల్, కబడ్డీ, బాక్సింగ్, రెస్లింగ్, టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించడం జరుగు తుందని, ఈ నెల 23వ తేదీన ఉదయం 7గం॥ల నుండి 11గం॥ల వరకు మధ్యాహ్నం 3గం॥ల నుండి రాత్రి 8గం॥ల వరకు అథ్లెటిక్స్, వెయిట్ లిఫ్టింగ్, ఖోఖో, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, ఆర్చరీ, హైటెక్ సిటీ క్లబ్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 24 తేదీన ఉదయం 7గం॥ల నుండి 11గం॥ల వరకు, మధ్యాహ్నం 3గం॥ల నుండి రాత్రి 8గం॥ల వరకు హాండ్ బాల్, ఫుట్‌బాల్, హాకీ, జిమ్నాస్టిక్, షూటింగ్, బెల్లంపల్లిలోని టి.సి.ఓ.ఎ. క్లబ్ లాంగ్ టెన్నిస్‌లలో పోటీలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. సెమీ ఫైనల్ పోటీలు కూడా నిర్వ హించడం జరుగుతుందని, పోటీలు ముగింపు అనంతరం బహుమతుల ప్రధానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఎంపీ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న బండిసంజయ్, ఈటెల రాజేంధర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఆదిలాబాద్ ఎంపీ సోయంబాపురావు కుమారుడి వివాహానికి ఆదివారం రోజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, బీజేపీ చేరికల కమిటి చైర్మెన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్, మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. అంతకుముందు నిర్మల్ మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి నివాసంలో బీజేపీ సీనియర్ నేత, చేరికల కమిటి చైర్మెన్ ఈటెల రాజేంధర్‌తో ఆయన మాట్లాడారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

### ప్రమాదభీమాతో కుటుంబాలకు అండ

సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



కాగజ్‌నగర్, ప్రభాతవార్త : కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన 10వ వార్డు శ్రీరాంనగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పాశం గోపాల్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించారు. బీఆర్ఎస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటూ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మంజూరు చేయించారు. పార్టీ నుండి మంజూరైన చెక్కును సిర్పూర్ ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు స్వయంగా చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వనమాల విజయ రాము, టీఆర్ఎస్ నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు చేపట్టిన పోలీసులు

వేమనపల్లి, ప్రభాతవార్త



రామగుండం పోలీస్ కమీషనరేట్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జైపూర్ ఏసిపి నరేందర్ ఉత్తర్వుల ప్రకారం చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ చెన్నూర్ రూరల్ సర్కిల్ పరిధిలోని కోటపల్ల, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్రిపాయింట్స్ సందర్శించి ప్రాణహిత పరివాహక, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఏరియా డామినేషన్ ఫెర్రి పాయింట్స్ స్పెషల్ పార్టీస్, పోలీసులతో ముమ్మర తనిఖీలు పోలీసులు చేపట్టారు. వాహనాల ఆకస్మిక తనిఖీ కి పడవలలో ప్రయాణించే ప్రయాణికులతో, పడవలు నడిపేవారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వాహనాల తనిఖీలో వాహన పత్రాలు, వారి వద్ద సామానులను, అనుమానితులను ప్రశ్నించారు. తునికాకు ఆరబెట్టిన ప్రాంతంలో, పరిస్థితులను, అక్కడి వివరాలు సిఐ సేకరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ, టిఎస్ ఎస్పి ఫోర్స్ పోలీస్ సిబ్బంది సుమారు 50 మంది ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్య క్రమం ఘనంగా జరుపు కున్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని జనకాపూర్‌లో అంబే ద్కర్ విగ్రహ ఆవిష్క రణలో భాగంగా ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పిటిసిల ఫారం అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్ రావుతో కలిసి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులతోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, సెంటర్ కమిటి అధ్యక్షులు జాడిబాపు, రేగుంట కేశవ్‌రావు, అశోక్, పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కెరమెరి, ప్రభాతవార్త :

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కేబి ఉట్నూర్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానించినట్లు సంస్థ డైరెక్టర్ కుమురం లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫోటోగ్రఫి, వీడియోగ్రఫి, సెల్‌ఫోన్ రిపేరింగ్, ఫ్రిజ్ అండ్ ఏసీ రిపేరింగ్, హౌజ్‌వైరింగ్, టూవిల్లర్ రిపేరింగ్, బ్యూటీపార్లర్, మగ్గం వర్క్, కుట్టు మిషన్ వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ శిక్షణను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం, బస్సు చార్జీలు, రెండు జతల యూనిఫాం, టూల్ కిట్స్ మరియు శిక్షణ అనంతరం కోర్సు దృవీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 18 నుండి 45 సంవత్సరాల లోపు వయస్సు ఉండి 10వ తరగతి పాస్/ఫేయిల్, ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, పాన్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్, 4 ఫోటోలతో జూన్ 5వ తేదీలోగా సంస్థ కార్యాలయం కేబి కాంప్లెక్స్ ఉట్నూర్‌లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ఆకస్తి గల ఎస్సీ, ఎస్టీ, ఓబీసి, ఓసీ, మైనార్టీల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కొరకు 08731-293114, 9949412159, 9441530494 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## సిపిఐ ఇంటింటికి పాదయాత్ర

బెల్లంపల్లి, ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఇంటింటికి సిపిఐ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా బెల్లంప్లి పట్టణంలో 10వ వార్డు పెద్దనపల్లిలో ఇంటింటికి వెళ్లి అందర్ని కలుస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా సిపిఐ పనిచేస్తుందని ప్రజల ఆశీస్సులతో మళ్లీ బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎర్రజెండా ఎగురవేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమం జరుగుతుంది. రెగుంట చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, పట్టణ కార్యదర్శి డిఆర్ శ్రీధర్, శాఖ కార్యదర్శి అంబేద్కర్ తిలక్, సహాయ కార్యదర్శి నరేష్, సీనియర్ నాయకులు కుందేళ్ళ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మానసిక వికలాంగునికి నిత్యావసరాల పంపిణీ

ఖానాపూర్, ప్రభాతవార్త :



రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా కడెం మండలానికి చెందిన మానసిక వికలాంగుడు చంద్రహాస్‌కి కడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్ నాయక్ మాట్లాడుతూ తల్లితండ్రులు దూరంఅయ్యి, వైద్యానికి ఖర్చు పెట్టే స్తోమత లేక ఇబ్బంది పడుతున్న చంద్రహాస్ కుటుంబంని దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వాళ్ల కుటుంబానికి డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు, వికలాంగుల కోటలో పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గం నాయకులు సతీష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బరుపాటి రమేష్, సలీం మహమ్మద్, కడెం పట్టణ అధ్యక్షులు రహీం, మైనార్టీ నాయకులు, గౌస్‌ఖాన్, శ్రీనుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి గ్రానైట్స్ అండ్ మార్బుల్స్‌ను ప్రారంభించిన మంత్రి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని సేయింట్ థామస్ స్కూల్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన మహాలక్ష్మి గ్రానైట్స్ అండ్ మార్బుల్స్ షోరూమ్‌ను ఆదివారం రోజు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం సంబంధిత పూజా కార్యక్రమాల్లో మంత్రితో కలిసి ఎమ్మెల్సీ దండే విఠల్, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, మాజీ డీసీసీబి చైర్మెన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, మార్కెట్ కమిటి చైర్మెన్ చిలుక రమణ, వైస్ చైర్మెన్ శ్రీకాంత్ యాదవ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.